TIMES OF VARTHA (24-06-24]_times of varha main (13-2).qxd 6/24/2024 5:38 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | సోమవారం, 24 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 341 | పేజీలు 06 | వెల : 6/-


## సిఎం అంటే కటింగ్ మాస్టరా..?



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సిఎం అంటే కటింగ్ మాస్టరా..? అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రశ్నించారు. ప్రతి పథకంలో లబ్ధిదారుల సంఖ్యకు కోతపెట్టడమే లక్ష్యమా..?.. సిఎం అనే పదానికి ఇదే సరికొత్త నిర్వచనమా..? ఎక్స్ వేదికగా నిలదీశారు. ఎన్నికల ముందు విచ్చలవిడిగా హామీలు ఇచ్చేసి.. ఇప్పుడు ఆ హామీల్లో కోతలు పెడుతున్నారంటూ దుయ్యబట్టారు. నాడు పరుగు పరుగున వెళ్లి రైతులను లోన్ తెచ్చుకోమన్నారని.. నేడు రూ.2 లక్షల రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెడుతున్నారని విమర్శించారు. రూ.39 వేల కోట్లు.. ఇప్పుడు రూ.31 వేల కోట్లకు కటింగ్ పెట్టి కుదించారని మండిపడ్డారు. పాసుబుక్కులు లేవనే నెపంతో లక్షల మందికి శఠగోపం పెట్టే కుటిల ప్రయత్నం చేస్తే సహించమని హెచ్చరించారు. రేషన్ కార్డు సాకు చూపి.. లక్షల మందికి మొండిచెయ్యిచ్చే కుతంత్రం చేస్తే భరిం చమని పేర్కొన్నారు. ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారని కొంతమంది కి.. చిన్నపాటి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారని ఇంకొంతమందికి.. శూన్య హస్తం చూపే చీకటి పన్నాగాన్ని చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. మొన్న లక్షలాది మందిని రూ.500 సిలిండర్ పథకానికి దూరం చేశారని.. నిన్న 200 యూనిట్ల పథకానికి ఆంక్షలు పెట్టి ఆగమాగం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు రూ.2 లక్షల రుణమాఫీని కూడా ఎగొట్టేందుకు లక్షలాది మంది రైతులకు ఎగనామం పెడతామంటే కుదరదన్నారు. నాట్ల నాడు ఇవ్వాల్సిన రైతు బంధుకు ఇప్పటికీ దిక్కులేదని.. ఎకరానికి రూ.7500ల రైతుభరోసాకు అడ్రస్సే లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రచారంలో 'అందరికీ అన్నీ' అన్నారని.. అధికారంలోకి రాగానే 'కొందరికే కొన్ని' అంటూ కోత పెడుతున్నారని ఎద్దేవా చేశారు. రుణమాఫీపై మాట తప్పినా.. మడమ తిప్పినా.. లక్షలాది రైతు కుటుంబాల తరపున ప్రశ్నిస్తాం.. పోరాటం చేస్తాం జై కిసాన్ జై తెలంగాణ అంటూ కెటిఆర్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో జోరు వాన..

### పలు ప్రాంతాల్లో దంచికొట్టిన వర్షం

### 2 రోజులు నగరానికి వర్ష సూచన

### పలు జిల్లాల్లో మోస్తరు వాన






టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పొద్దంతా సాధారణంగా ఉన్న వాతావరణం సాయంత్రం నాలుగు కాగానే ఒక్కసారిగా మారిపోయింది. ఉన్నట్టుండి ఆకాశంలో దట్టమైన మేఘాలు కమ్ముకున్నాయి. చిరు జల్లులతో మొదలై.. కొద్దిసేపటికే వాన జోరందుకుంది. ఒకటీ రెండు ప్రాంతాల్లో ఆరంభమై.. నిమిషాల వ్యవధిలోనే నగరమంతా విస్తరించింది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం వాన దంచికొట్టింది. దీంతో ప్రధాన రహదారులపై మోకాళ్లలోతు వరద నిలిచి పలు చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రాత్రి 8 గంటల వరకు డబీర్‌పురాలో అత్యధికంగా 7.1 సెం.మీ, సర్దార్‌మహల్‌లో 7 సెం.మీ వర్షం కురిసింది. అసిఫనగర్, గౌలిగూడ, బేగంబజార్ ప్రాంతాల్లో 6 సెం.మీ.కు పైగా.. నాంపల్లి, లంగర్‌హౌస్, అజంపురా, దూద్‌బౌలి, విజయనగర్ కాలనీ, అంబర్‌పేటలో 5 సెం.మీ.కు పైగా.. హయత్‌నగర్, నెహ్రూనగర్, ఎన్‌జీవోసకాలనీ, కిషన్‌బాగ్‌లో 4 సెం.మీ.కు పైగా వర్షం కురిసింది. వనస్థలిపురంలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వరదనీరు భారీగా నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మెహిదీపట్నం 11 కేవీ సాయిగార్డెన్ ఫీడర్ పరిధిలో భారీ వృక్షం పడటంతో విద్యుత్ తీగలు తెగిపోయి స్తంభం విరిగిపడింది. ఎర్రగడ్డ స్వర్ణ జయంతి ఫీడర్ పరిధిలో చెట్టు విరిగి కరెంటు తీగలపై పడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విపత్తు నిర్వహణ బృందాలు పలు ప్రాంతాల్లో వరద నీటిని తొలగించాయి. కాగా, హైదరాబాద్‌లో మరో రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశముంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పారు. సోమ, మంగళవారం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు యెల్లో హెచ్చరిక జారీచేశారు.

### పలు జిల్లాల్లో మోస్తరు వాన..

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆదివారం మోస్తరు వాన కురిసింది. నిర్మల్ జిల్లాలో రెండు రోజుల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కడెం ప్రాజెక్టుకు 2,900 క్యూసెక్కుల వరద వస్తోంది. యాదగిరిగుట్టలో సాయంత్రం అరగంట పాటు జోరు వాన పడింది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పలు మండలాల్లో మోస్తరు వాన కురిసింది. వాంకిడి మండలంలో 4.5 సెం.మీ. వర్షపాతం నమోదైంది. కాగజ్‌నగర్ మండలం అందవెల్లిలో పెద్ద వాగుపై ఏర్పాటు చేసిన తాత్కాలిక వంతెన కొట్టుకుపోవడంతో భీమిని, దహెగాం మండలాలకు చెందిన 50 గ్రామాలకు సంబంధాలు తెగిపోయాయి. ఉమ్మడి కరీంనగర్, మంచిర్యాల, సంగారెడ్డి, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో మోస్తరు వాన కురిసింది.



# బీఆర్ఎస్‌కు మరో షాక్!

### కాంగ్రెస్‌లోకి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీఎం రేవంత్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎసలో మరో వికెట్ పడింది. ఆ పార్టీ జగిత్యాల ఎమ్మెల్యే.. గులాబీ పార్టీ ముఖ్యనేత కవితకు అత్యంత సన్నిహితుడు.. డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం రాత్రి తన నివాసంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి సమక్షంలో ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 2014లో టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డి చేతిలో ఓడిపోయిన సంజయ్ కుమార్.. ఆ తర్వాత జరిగిన రెండు ఎన్నికల్లోనూ (2018, 2023) వరుసగా ఆయనపై విజయాలు సాధించారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కూడా నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా సంజయ్ విస్తృతంగా ప్రచారం చేశారు. కానీ, ఆ సీటును బీఆర్ఎస్ గెలుచుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో.. కొంతకాలంగా సంజయ్‌కుమార్ కాంగ్రెసతో టచ్‌లో ఉన్నట్టు ప్రచారం జరిగింది. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి నలుగురు ఎమ్మెల్యేలు (దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాసరెడ్డి) కాంగ్రెస్ పార్టీలోచేరిన సంగతి తెలిసిందే. పోచారం కాంగ్రెసలో చేరిన రెండోరోజే.. మరో పెద్ద వికెట్ పడడం బీఆర్ఎసకు షాకే! నిజానికి.. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల 'కారు' దిగి హస్తం గూటికి చేరడానికి సర్వం సిద్ధమైందంటూ శనివారం విస్తృతంగా ప్రచారం జరిగింది. అంతలోనే అనూహ్యంగా సంజయ్‌కుమార్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం చర్చనీయాంశంగా మారింది. వీరే కాదు.. హైదరాబాద్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జూలై మొదటివారంలోగా కాంగ్రెసలో చేరే అవకాశం ఉన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఈమేరకు చర్చలు సఫలమైనట్టుగా చెబుతున్నారు. 8-10మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెసలో చేరుతున్నట్టు వారి పేర్లతో సహా దానం ఇటీవలే ప్రకటించడం గమనార్హం. ఇదిలా ఉండగా.. గంగుల కాంగ్రెసలో చేరతారంటూ వార్తల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. ఆయన్ను తన ఫామ్‌హౌజ్‌కు పిలిపించుకుని మాట్లాడారు. గంగులతోపాటు కరీంనగర్ కార్పొరేషన్‌కు చెందిన కార్పొరేటర్లు కూడా ఉన్నారు. గంగుల ఫామ్‌హౌజ్ వద్దకు వచ్చేసరికే.. మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ కూడా అక్కడికి చేరుకున్నారు.

# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్



### ఎంపీల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు

### మంత్రి వర్గ విస్తరణపై అధిష్టానంతో చర్చలు

### నామినేట్ పదవులు, పీసీసీ అధ్యక్ష పదవిపైనా మంతనాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఢిల్లీకి వెళ్లనున్నారు. సోమవారం పార్లమెంట్‌లో ఎంపీల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కానున్నారు. సీఎం రెండు రోజుల పాటు ఢిల్లీలోనే ఉండనున్నారు. పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిన రాష్ట్రానికి చెందిన అంశాలపై ఎంపీలకు ఆయన దిశా నిర్దేశం చేయనున్నారు. అలాగే మంత్రి వర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీ, పీసీసీ అధ్యక్షుడి ఎంపిక తదితర అంశాలపై అధిష్ఠానంతో చర్చించే అవకాశం ఉంది. డిసెంబర్ 6న సీఎంగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు తనతో పాటు మరో 11 మందికి మంత్రి వర్గంలో చోటు దక్కింది. ఇంకా ఆరుగురికి అవకాశముండటంతో పలువురు నేతలు అదిష్టానం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం ఢిల్లీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే ఖమ్మం జిల్లాకు మంత్రి వర్గంలో అత్యధిక ప్రాధాన్యత లభించింది. ఇక్కడి నుంచి ముగ్గురికి చోటు లభించగా, కరీంనగర్, వరంగల్, నల్లగొండ, మహబూబ్‌నగర్‌కు రెండేసి మంత్రి పదవులు దక్కాయి. మెదక్ నుంచి ఒకరికి అవకాశం లభించింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, అదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు రేవంత్ జట్టులో చోటు లభించలేదు. ఈ నేపథ్యంలో సీఎం పర్యటనపై ఆయా జిల్లాల కు చెందిన పలువురు ఆశలు పెట్టుకున్నారు. అలాగే పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి జూన్ 27న రేవంత్

TIMES OF VARTHA (24-06-24)_times of varha main (13-2).qxd 6/24/2024 5:38 AM Page 2



## నిజాంసాగర్ కాలువ నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.

వర్షాకాలంలో రైతులు వరి నాటుకోవాలని ఉద్దేశంతో నిజాంసాగర్ నీటిని కాలువల ద్వారా ఆదివారం రోజు జుక్కల్ శాసనసభ్యులు తోటా లక్ష్మీకాంతరావు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, పూజ చేసిన అనంతరం నీటిని విడుదల చేశారు. చివరి ఆయకట్టు రైతుకు నీరు అందించాలనే ఉద్దేశంతో ,నీటిని విడుదల చేశామని వారు తెలిపారు. రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం సహకారాన్ని అందిస్తుందని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో కామారెడ్డి జెడ్పీ చైర్మన్ దఫేదార్ శోభ, కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ నీటిని విడుదల చేసిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధి నిజాంసాగర్ మండలం లోని నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి ప్రధాన కాలువ ద్వారా వానాకాలం పంటల సాగుకు ఆదివారం నీటిని విడుదల చేసిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి , జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు .ఈసందర్భంగా పోచారం గారు మీడియాతో మాట్లాడుతూ....1932 లో నిజాంసాగర్ ప్రాజెక్టును నిర్మించారు.మొత్తం 2.70 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండేది. కానీ ప్రాజెక్టు లోకి సరిగ్గా నీళ్ళు రాకపోవడంతో ఆయకట్టు తగ్గిపోయింది.ప్రస్తుతం అలీసాగర్ వరకు ఉన్న 1.30 లక్షల ఎకరాలు నిజాంసాగర్ పరిధిలో ఉన్నది. మొత్తం పది మండలాల పరిధిలో సాగు చేస్తున్నారు. రాష్ట్రంలోనే మొదటగా ఈ ప్రాంతంలోని రైతులు రోహిణి కార్తెలోనే నార్లు పోసి త్వరగా నాట్లు వేస్తారు.గత ఏడాది లాగానే ఈ సంవత్సరం కూడా జూన్ నెలలోనే నీళ్ళు విడుదల చేయాలని రైతులు కోరారు. రైతుల కోరికను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళగా వారు సానుకూలంగా స్పందించారు. రైతుల కోరిక మేరకు సాగునీటి శాఖ అధికారులను సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారి అనుమతితో వానాకాలం పంటల సాగుకు నీటిని విడుదల చేసాం. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 17.6టిఎంసిలు. ప్రాజెక్టులో ప్రస్తుతం 4.3 టీఎంసీ ల నీరు ఉన్నది. ఇందులో డెడ్ స్టోరేజ్ పోను 3.6 టిఎంసి ల నీరు కాలువలకు విడుదల చేయవచ్చు.ఒకవేళ సమయానికి వర్షాలు కురవక ప్రాజెక్టు లోకి నీళ్ళు రాకపోతే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్ళి కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ నుండి 2 టిఎంసి ల నీరు తీసుకోవడానికి అవకాశం ఉన్నది.నీటిని విడతల వారిగా విడుదల చేస్తాం. మొదటి విడతలో భాగంగా ఈరోజు నుండి 1400 క్యూసెక్కులను విడుదల చేస్తున్నాం. మొదటి విడతలో నాట్లు వేసుకుంటారు కాబట్టి 15 రోజులు కాలువకు నీటి విడుదల జరుగుతుంది. తర్వాత ఒక్కో విడతలో పది రోజులు నీటి విడుదల జరుగుతుంది. సాగునీటి, రెవిన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేసి అన్ని డిస్ట్రిబ్యూటరీలకు నీళ్ళు సమంగా అందే విదంగా చర్యలు తీసుకోవాలి.రైతులు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి. ప్రభుత్వానికి, అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.ప్రాజెక్టులలో నీళ్ళు లేని కారణంగా రాష్ట్రంలోని ఏ సాగునీటి ప్రాజెక్టు ఆయకట్టుకు కూడా ఈ ఏడాది వానాకాలం పంటల సాగుకు నీరు విడుదల చేయలేదు. కేవలం నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి మాత్రమే నీటి విడుదల జరిగింది.గత ఏడాది యాసంగిలో నీటి విడుదల క్రమబద్ధీకరణ చేసి పొదుపుగా వాడడంతో ప్రస్తుత వానాకాలం సాగుకు నీళ్ళు మిగిలాయి.నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి నీటి విడుదలకు అనుమతించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, సాగునీటి శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి రైతుల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ ద ఫెదర్ శోభ రాజు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు, పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పోచారంను కలిసిన పిబిఆర్ యువ సైన్యం ప్రతినిధులు..



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలో ఉన్న ఆయన వెంట నడుస్తామని బాన్సువాడ పి. బి. ఆర్. యువ సైన్యం ప్రతినిధులు తెలిపారు. ఆదివారం బాన్సువాడలో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పూల భూకి అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి. బి. ఆర్ .యువ సైన్యం బాన్సువాడ ప్రతినిధులు, సోషల్ మీడియా వారియర్స్ సయ్యద్ ఇలియాస్ అలీ, పెయింటర్ ఇందూరి శ్రీనివాస్, మన్నే చిన్న సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

## పోచారం.. లక్ష్మీ పుత్రుడే..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కాంగ్రెస్ పార్టీలో చేరికతో మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిపై కొంత మంది సోషల్ మీడియాలో దుష్ప్రచారాన్ని మొదలు పెట్టారు. పాత వీడియోలను తీసుకు వచ్చి ఇట్టెట్టా చేస్తావ్ అంటూ ప్రశ్నిస్తున్నారు. నిజమే అలా ప్రశ్నించే వారికి వాస్తవాలు తెలియవు. తెలిస్తే ఇలా చేయరు. వాస్తవాలు ఎప్పుడూ వాస్తవాలే. పోచారం ఎప్పుడూ ప్రజల మనిషే. నిజాయతీకి పెట్టింది పేరు.


### జరిగింది ఏమిటి..

వాస్తవంలోకి వెళ్తే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో తిరుగులేని నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి. అనితర సాధ్యమైన అభివృద్ధి ప్రధాత. నిత్యం ప్రజల కోసమే పరితపించే వ్యక్తి. ప్రజల కోసమే బతుకుతున్న నిజమైన, నిఖార్సైన ప్రజా నాయకుడు. ఉన్నట్టుండి అలాంటి నేతకు పార్టీ మారాల్సిన గత్యంతరం ఎందుకు వచ్చింది. తన నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో అనుభవించలేని పదవులంటూ ఏమీ లేవు. కష్టపడి పైకి వచ్చిన అతనికి ఎన్నో పదవులు వరించాయి. ముఖ్యమంత్రి కంటే పెద్ద ప్రోటోకాల్ పదవి స్పీకర్ హోదాలోనూ ఆ పదవికి వన్నె తెచ్చింది నిజమే. తెలంగాణ స్వాప్నికుడిగా పేరొందిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు వెన్నంటి ఉంటూ వెన్నుపోటు పొడుస్తున్న నాయకుల తీరు పోచారం బయటకు వెళ్ళేందుకు అసలు కారణం. ఈ వాస్తవం తెలిస్తే అందరూ ముక్కున వేలేసుకుంటారు. ఎందుకంటే వేముల ప్రశాంత్ రెడ్డి అనే మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే అందరికి సుపరిచతమే. అదృష్టం కొద్దీ కేవలం రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవిని దక్కించుకున్న ఇతని చేష్టాలే పోచారం శ్రీనివాస్ రెడ్డిని పార్టీ మారేందుకు కారణం అయ్యి ఉంటుందనేది ఉమ్మడి జిల్లాలో ప్రతి ఒక్కరి ఆలోచనకు తడుతున్నదే.రోడ్డు, భవనాల మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి ఆత్మగా కొనసాగినటువంటి రమేష్ రెడ్డికి డిసిసిబి ఛైర్మన్ గిరి కట్టబెట్టడానికి తల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీని, తండ్రి లాంటి కేసీఆర్ ను ప్రశాంత్ రెడ్డి వంచించింది నిజం కాదా.తన ఆత్మ రమేష్ రెడ్డి కి నిజామాబాద్ డిసిసిబి చైర్మన్ పదవిని కట్టబెట్టడానికి వెనక నుండి చక్రం తిప్పి డైరెక్టర్లతో అవిశ్వాస పెట్టించి, అన్ని విదాలుగా అండగా ఉన్న తండ్రి లాంటి పోచారం శ్రీనివాసరెడ్డి కి వెన్నుపోటు పొడిచి పోచారం భాస్కర్ రెడ్డిని డిసిసిబి చైర్మన్ పదవి నుండితప్పించడానికి తెరవెనుక సహకారం అందించింది ఎవరోజిల్లాప్రజలుతెలుసుకోవాలిరమేష్ రెడ్డిని, ప్రశాంత్



రెడ్డిని వేరు చేసి ఉమ్మడి జిల్లా రాజకీయాలను చూడగలమా. ఒక వేళా డీసీసీబీ పదవిని ఆశించడం రమేష్ రెడ్డి వ్యక్తిగతమే అయితే మాజీ మంత్రిగా ఉమ్మడి జిల్లాలో కీలక నేతగా బీఆర్ఎస్ పార్టీ పరువును కాపాడుకునే బాధ్యత ప్రశాంత్ రెడ్డికి లేదా. ఉంటే గనుక తన సొంత మండలం, ప్రశాంత్ రెడ్డి సొంత గ్రామమైన వేల్పూర్ పిఎసిఎస్ సోసైటీ ఛైర్మన్ గా ఉన్న రమేష్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం ఎందుకు పెట్టలేక పోయాడో రాష్ట్రంలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులకు తెలుసా?అంటే కేసీఆర్ కు ఆత్మలా ఉంటున్నట్లుగా నటిస్తూ కేసీఆర్ ను మోసం చేసే వారి బండారం బట్టబయలైనా ఎవ్వరూ పట్టించుకోరు. కేసీఆర్ కూడా ఈ తతంగాన్ని గుర్తించడు. పోనీ రమేష్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయొచ్చు కదా. కనీసం ఈ చర్యకు కూడా ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీవన్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోలేక పోయాడు. రమేష్ రెడ్డికి వీరంతా కూడబలికి మద్ధతు ఇచ్చినట్టే కదా. ఇప్పుడు చెప్పండి కేసీఆర్ ను నమ్ముకుని ఉన్న పోచారం కుటుంబానికి జరిగిన అన్యాయంలో ఎవరి తప్పుంది. జరిగిన తప్పును తేటతెల్లం చేసినప్పటికీ అధిష్టానం ఇంకా ప్రశాంత్ రెడ్డి భ్రమలోనే కొనసాగుతుంటే చూస్తూ ఊరుకోవాల్సిందే.అందుకే కేసీఆర్ పై ప్రేమను శాశ్వతంగా గుండెలో పెట్టుకుని కేవలం తన రాజకీయ శత్రువులకు సమాధానం ఇచ్చేందుకు పోచారం ఈ అడుగు వేశారు. అంతే కానీ స్వార్థం కోసం కాదన్న విషయాన్ని అందరూ గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రోడ్లపై యదేచ్ఛగా కేజీవిల్ ట్రాక్టర్లు..



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని కొత్త బాద్, బుడిమి, గ్రామాలలో రోడ్లపై కేజీవిల్ ట్రాక్టర్లు తిరగడం వల్ల ప్రభుత్వం కోట్ల రూపాయలతో నిర్మించిన రోడ్లు ధ్వంసం అవుతున్న ,సంబంధిత అధికారులు ట్రాక్టర్లు రోడ్లపై తిరుగుతున్న పట్టించుకోకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, పకడ్బందీ నిగా పెట్టి, వాటిపై చర్యలు తీసుకొని ప్రజల ఆస్తులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## గాయపడ్డ వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



శనివారం సాయంత్రం భూమి విషయంలో జరిగిన గొడవల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిపై బారాస కార్యకర్తల దాడిని బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి ఖండించారు. బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం నెమలి గ్రామ నికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలపై బారాస నాయకులు దాడి చేసి కాలు విరిగిపోవడంతో నిజాంబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి నీ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఏనుగు రవీందర్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ కార్యకర్తలపై దాడుల కు పాల్పడ్డ బారాస నాయకులను కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు. ఆయన వెంట గిరిజన విభాగం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రతాప్ సింగ్ రాథోడ్ తోపాటు ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల సీనియర్ నాయకులు చందు తన మేనకోడలు సీమ నూతన వస్త్రాధారణ మహోత్సవ వేడుకల్లో ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి హాజరై చిన్నారికి ఆశీర్వదించారు. కొద్దిసేపు ఆ చిన్నారితో ముచ్చటించారు. సీమ దంపతులు అమెరికాలో స్థిరపడ్డారు. కాంగ్రెస్ నాయకులు చందు తన మేనకోడలుకు బీర్కూర్లో నూతన వస్త్రధారణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏనుగు రవీందర్ రెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట మైలారం భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్తకొండ భాస్కర్, తదితరులు, ఉన్నారు.

## మామతో కలిసి కట్టుకున్న భర్తను హతమార్చిన భార్య..

### ఇంటి వద్ద పూడ్చి పెట్టిన వైనం.. బాన్సువాడలో ఘటన...

ఆలస్యంగా వెలుగులోకి....



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

కట్టుకున్న భర్తను మామతో కలిసి హత్య చేసి గుంతలో పూడ్చిపెట్టిన ఘటన బాన్సువాడ మండలం తిరుమలపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. కొద్ది రోజుల కిందట జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సిఐ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... తిరుమలాపూర్ గ్రామానికి చెందిన రాములు (33) జులాయిగా తిరుగుతుండేవాడు. తాగి వచ్చి భార్య మంజుల ,తండ్రి నారాయణను కొడుతూ హింసించేవాడు. దీంతో విసిగిపోయిన వారిద్దరు కలిసి ఈనెల 9న రాములు ను హత్య చేశారు. మృతదేహాన్ని రెండు రోజులపాటు ఇంట్లోని సెప్టిక్ ట్యాంకులో ఉంచారు. అనంతరం ఇంటి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో గుంత తవ్వి పూడ్చిపెట్టారు. గత పది రోజులుగా రాములు కనిపించకపోవడం... ఇంటి పక్కన ఖాళీ స్థలంలో తవ్విన గుంత అనుమానాస్పదంగా కనిపించడంతో స్థానికులు వారిద్దరిని నిలదీశారు. దీంతో నిందితులు ఇద్దరు రాములను హత్య చేసినట్లు చెప్పడంతో శనివారం సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాన్సువాడ పోలీసులు ఆదివారం ఉదయం ఘటన స్థలానికి చేరుకొని గుంతను తవ్వగా మృతదేహాన్ని గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నిజామాబాద్ జిల్లా టైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

### అధ్యక్ష కార్యదర్శులుగా రాజశేఖర్, భోజన్న

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా టైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు అయింది. తెలంగాణ రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్మూర్ లోని ఓ ప్రైవేటు కమ్యూనిటీ హాల్ లో ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్ర సంఘం ఆదేశానుసారం ముందుగా జిల్లా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో జిల్లా అధ్యక్షునిగా ఈరవత్రి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా జి. భోజన్న, కోశాధికారిగా జి. మురుగన్, ఉపాధ్యక్షులుగా నరేందర్, ఎం. రాజన్న, టీ. విద్యాసాగర్ రెడ్డి, అర్జున్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా పోల్కం చంద్రశేఖర్, అమితాబ్ కిరాడ్ తోపాటు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గం 2024 నుంచి 2028 వరకు నాలుగు సంవత్సరాల పాటు కొనసాగుతుంది. నిజామాబాద్ జిల్లా టైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలకు తెలంగాణ రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ నుంచి టెక్నికల్ డైరెక్టర్ వెంకటస్వామి, స్టేట్ అసోసియేషన్ ట్రెజరర్ సంతోష్ పర్యవేక్షణలో నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన రాజశేఖర్ మాట్లాడుతూ ... నిజామాబాద్ జిల్లా లోని మారుమూల గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులను తీర్చిదిద్దడంలో భాగంగా వారిలోని ప్రతిభ నైపుణ్యతలను వెలికి తీయడంతో పాటు వారి ఉజ్వల భవిష్యత్తు కోసం టైక్వాండో అసోసియేషన్ తమ వంతు బాధ్యతగా క్రియాశీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా జిల్లా తైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నుకోవడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో టైక్వాండో క్రీడ ప్రాచుర్యం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహాయ సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ ఆఫీసర్ జే. మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# బలిధాన్ దివస్ లో ముఖర్జీకి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో జనసంఘ్ వ్యవస్థపాక సభ్యులు శ్యామ ప్రసాద్ ముకర్జికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా మాట్లాడుతు శ్యామ ప్రసాద్ ముఖర్జీ న్యాయవాదిగా, విద్యావేత్తగా 33 ఏళ్ల చిన్న వయస్సులో కలకత్త యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా పనిచేసారని, అఖిల భారతీయ హిందూ మహాసభల అధ్యక్షులుగా సేవాలాందించి భారత దేశ మొదటి వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రిగా పని చేసారని కొనియాడారు. జనసంఘ్ వ్యవ స్థాపక స్థాపకులైన ముఖర్జీ దేశ సమగ్రత, ఐక్యత కోసం హిందువులలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించడం ద్వారా జాతీయ పునరనిర్మాణం జరుగుతుందనే లక్ష్యంతో బిజేఎఫ్ స్థాపించడం జరిగిందని, జాతి ఐక్యతను ముప్పుగా భావించే ఆర్టికల్ 370ని ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకంచారని, ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహి ఛాలెంగే ఒకే దేశానికి రెండు రాజ్యాంగలు, ఇద్దరు ప్రధానులు, రెండు జాతీయ చిహ్నాలు ఉండకూడదు అన్నారని, పార్టీ కోసం అహర్నిశలు శ్రామిస్తూ తన జీవితాన్నే అంకితం చేసి అతని మరణం కూడా నిర్భంధం లోనే ఒక మిస్ట్రీగా మిగిలిపోయిందని, ఆ మహనీయుని త్యాగానికి గుర్తుగా బలిదాన్ దివస్ జరుపుకుంటున్నాం అని ముఖర్జీ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా బిజెపి పార్టీ నరేంద్రమోదీ పని చేస్తున్నారని ఆయన అన్నారు. యువత ఆ మహనీయుని ఆదర్శంగా తీసుకొని దేశ సమగ్రత్త, స్వేచ్ఛ కోసం ప్రాణాలు అర్పించడానికైనా సిద్ధంగా ఉండాలన్నారు. బీజేపీ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాలం రాజు, బిజెపి అర్బన్ అసెంబ్లీ కో కన్వీనర్ రాగి నారాయణ యాదవ్, బీజేపీ కార్పొరేటర్స్ మాస్టర్ శంకర్, మల్లేష్ యాదవ్, బీజేపీ ఆఫీస్ సెక్రటరీ బద్ద కిషన్, మండలం అధ్యక్షులు గడ్డం రాజు, పుట్ట వీరేందర్, బీజేపీ నాయకులు ప్రభాకర్, ఆనంద్, ముత్యాలు, పల్నాటి కార్తీక్, రాథోడ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నవోదయ, సైనిక్ స్కూల్ శిక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పరిధిలో 5వ తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థుల కోసం ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు బాన్సువాడ పట్టణంలోని ప్రముఖ కోచింగ్ సెంటర్ విద్యార్థి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత నవోదయ,సైనిక్ స్కూల్ శిక్షణ తరగతులను త్వరలో ప్రారంభించనున్నాము. ఈ ఉచిత శిక్షణ పొందేందుకు ఈ నెల 30వ తేదీన టాలెంట్ టెస్ట్ నిర్వహించబడుతుంది ఈ టాలెంట్ టెస్ట్ లో కేవలం 4 వ తరగతి గణితం,ఇంగ్లీష్ పై పరీక్ష నిర్వహించ బడును.అత్యుత్తమ ప్రదర్శన చూపెట్టిన 30 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఉచిత నవోదయ,సైనిక్ స్కూల్ శిక్షణఇవ్వబడుతుంది.నిష్ణాతులైన అధ్యపకులచే శిక్షణ ఇవ్వబడును.నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల కోసం ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.నిరుపేద అగ్ర వర్ణాల వారు కూడా హాజరు కావచ్చు.5 గురు నిష్ణాతులైన ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో ఈ శిక్షణ ఇవ్వబడును.మీ చిన్నారుల ఆధార్ కార్డుచదివే స్కూల్. కులం.గ్రామం.మండలం.సెల్ నంబర్......వివరాలు 28వ వరకు 9440095566, 6300454322నంబర్లకు వాట్సప్ చేయగలరు.ఎంపిక చేసే పరీక్ష స్థలం... ఆక్స్ఫర్డ్ స్కూల్ బాన్సువాడ సమయం ఉదయం...11 గంటల నుండి...మధ్యాహ్నం 1 వరకు...మరిన్ని వివరాలకు సంప్రదించండి

# చిటిమెల హరి ప్రసాద్ ఆర్యవైశ్య జూనియర్ కాలేజ్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ల పై విచారణ చేపట్టాలి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

చిటిమెల హరిప్రసాద్ ఆర్యవైశ్య జూనియర్ కాలేజ్ అక్రమ రిజిస్ట్రేషన్ల పై ప్రభుత్వం విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా నిజామాబాద్ నగరంలో బోర్గం బ్రిడ్జ వద్ద ఉన్న కాలేజ్ భూములను పి.డి ఎస్.యూ నాయకులు సందర్శించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్యవైశ్య జూనియర్ కాలేజ్ ఏర్పాటు కోసం 4 ఎకరాల 22 గుంటల భూమిని కొనుగోలు చేశారని, 1994లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి కాలేజ్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారని,కొంత మంది స్వార్థపరులు వలన ఇప్పటి వరకు నిర్మాణం జరగలేదని, కాలేజ్ కోసం ఉన్న భూములు ఏమయ్యాయని, కాలేజ్ భూములు వ్యక్తుల పేర్ల మీద ఉన్నాయా? కాలేజ్ పేర్ల మీద ఉన్నాయా? అని ప్రశ్నించారు. కాలేజ్ భూములపై అర్బన్, రూరల్ ఎంఎల్ఏ లు స్పందించాలని, ఏ ఆశయ సాధన కోసం శంకుస్థాపన చేశారో ఆ ఆశయ సాధన కోసం ఆర్యవైశ్య జూనియర్ కాలేజ్ ను నిర్మించి జిల్లా విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్. గౌతమ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్, సహాయ కార్యదర్శి ప్రిన్స్, నాయకులు సాయినాథ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద చేనేత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థ నారాయణపురం

పుట్టపాక గ్రామానికి చెందిన జెల్లా ఉమ శంకర్ గత కొన్ని రోజుల క్రితం చనిపోవడంతో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేదు అని తెలుసుకొని వారి తో మాట్లాడి ధైర్యం చెప్పి ఎల్లవేళలా అందుబాటులో ఉంటాము అని చెప్పి వారికి బీజేపీ గ్రామ శాఖ తరుపున 5000/-రూ ఆర్థిక సాయం అందచెయ్యడం జరిగింది..

# రెండు వర్గాల ముఖ్య నాయకులకు కార్యకర్తలకు న్యాయం జరిగేలా

## నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ అధిష్టానం కృషి చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీ పూర్ రాజారెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ బాబా లు మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయాన్ని తప్పకుండా గౌరవిస్తామని, సీనియర్ నాయకులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని వారి రాకతో కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గం లో మరింతగా బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు . ప్రస్తుతం బాన్సువాడ నియోజకవర్గంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి వర్గానికి, ప్రస్తుత ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్గానికి, ఎలాంటి అన్యాయం జరగకుండా, ఇరు వర్గాల నాయకులతో, కార్యకర్తలతో, కాంగ్రెస్ అధిష్టానం మాట్లాడి తిరువర్గాల నాయకులకు కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా క్షేత్రస్థాయిలో చర్చలు జరిపి, బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధికి కాంగ్రెస్ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలనివారుకోరారు.ఈకార్రయ్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ నేమాని వీర్రాజు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు అబ్దుల్ బారి, మండల మైనార్టీ అధ్యక్షులు శంషుద్దీన్, తిప్పారం వెంకట్ గౌడ్, నాగేశ్వరరావు, గజ్జల సాయిలు, ప్రశాంత్, నారా గౌడ్, బంజ గంగారాం,మారుతి, నేమాని రఘు,దయాకర్,దయానంద్, సంతోష్, హనుమంతరావు,పిట్ల సాయిలు, లచ్చగౌడ్,బషీర్, మొగులయ్య, అవేజ్, నర్సింలు,అనిల్, నిఖిల్,సుభాష్, తోపాటు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే....!

## అస్తవ్యస్తంగా అంతర్గత రోడ్ల వ్యవస్థ

### రోడ్లపై పారుతున్న డ్రైనేజీలు..!

### సిసి రోడ్లు లేక ప్రజలకు తప్పని ఇబ్బందులు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



వర్షాకాలం వచ్చిందంటే చిన్న గుడూరు మండల వాసుల కష్టాలు వర్ణనాతీతం. వర్షం వచ్చిన ప్పుడల్లా బురద రోడ్లపై ప్రయాణం ఎలా సాగించాలని ఆందోళనలో ప్రజలున్నారు. ఏటా ఈ తిప్పలు పడాల్సిందేనా..? మా బతుకులు మారవా..? అంటూ అధికారులు, ప్రజాప్రతినిధులకు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. మండలంలోని పలు కాలనీలు వాన పడితే పలు ప్రాంతాలు బురదమయం అవుతున్నాయి. ఎక్కడ చూసినా రోడ్లపై వరద నీరు నిలిచిపోతోంది.దుర్గంధం వెదజల్లే పరిస్థితుల్లో బిక్కుబిక్కుమంటూ ప్రజలు కాలం గడుపుతున్నారు. చిన్నపాటి వర్షాలకే రోడ్లన్నీ కుంటలను తలపిస్తున్నాయని, వర్షం ఎక్కువగా పడితే ఇండ్లల్లోకి కూడా వస్తాయని ప్రజలు తెలియజేస్తున్నారు.వర్షాకాలం వచ్చిందంటే చాలు చిన్న గూడూరు మండల కేంద్రంలోని రోడ్లన్నీ బురదమయంగా మారి నడవడానికే నరకప్రాయంగా మారుతున్నాయి. మండల కేంద్రంలో సరైన అంతర్గత రోడ్డు సౌకర్యం లేని కారణంగా మండల ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. సంవత్సరాలు గడుస్తున్నా మండల కేంద్రంలోని దాశరథి సెంటర్ నుంచి బొడ్రాయి వరకు సరైన సి.సి రోడ్డు వసతి లేదు. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని కాలనీలలో డ్రెయినేజీలు లేకపోవడంతో అంతా అస్తవ్యస్తంగా మారుతుంది. రోడ్ల పైన నీరు నిలిచి ఉండడంతో దోమలు వృద్ధి చెంది వ్యాధుల బారిన పడుతున్నారు. సిసి రోడ్లకు కలగని మోక్షం.. పేరుకే మండలం కానీ సిసి రోడ్లకు నోచుకోవడం లేదు. ముఖ్యంగా దాశరథి సెంటర్ నుంచి బొడ్రాయి సెంటర్ వరకు అంతే కాకుండా గ్రామంలోని కొన్ని వార్డులలో సరైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల అంతర్గత రోడ్లు,డ్రెయినేజీలు పూర్తిస్థాయిలో లేని కారణంగా బురదలోనే రాకపోకలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా బురద రోడ్లతో సహవాసం చేస్తున్నా తమ గోడును పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఇందుకోసం లక్షలు వెచ్చిస్తున్నామని చెబుతున్నా ఆచరణలో అమలు కావడం లేదని వాపోతున్నారు. వర్షాల కారణంగా చిన్న గూడూ రు మండల కేంద్రంలో రోడ్లు తీవ్ర బురదమయంగా మారి కనీసం వాహనాలు కూడా పోలేన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ బాధలు తమకు ఎన్నాళ్లంటూ ఆవేదన చెందుతున్నారు. ఒకవైపు సిసి రోడ్ల సౌకర్యం లేక మరో వైపు వ్యాధులతో అనేక రకాలుగా ఇబ్బందులు పడుతు న్నామని వాపోతున్నారు. కావున ఇకనైనా ప్రజాప్రతినిధులు మండల పంచాయతీ అధికారులు స్పందించి పట్టణంలో సిసి రోడ్డు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# రివర్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ సీజ్

## స్కూల్ బిల్డింగ్ నిర్మాణం లేకుండానే అనుమతులు మంజూరు చేసిన డిఇఓ, ఎంఈఓ లపై చర్యలు తీసుకోవాలి

### ల్యాండ్ కన్వర్షన్ ఫిబ్రవరి 9న చేసుకుంటే స్కూలు అనుమతులు జనవరి 25న ఎలా ఇస్తారని ప్రశ్నించిన బీఎస్పీ నాయకులు

### ఫలించిన బి.ఎస్.పి నాయకుల పోరాటం

### జర్నలిస్టుల సహకారంతోనే రివర్ వ్యాలీ స్కూల్ కథకు ముగింపు పడిందన్న బీఎస్పీ నాయకులు గ్యార మల్లేష్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్మెట్ మండలం గౌరెల్లి గ్రామంలో దొడ్డి దారిన భవన నిర్మాణం లేకుండానే ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలను తుంగలో తొక్కి రివర్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూలుకు అనుమతులు ఇచ్చిన రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి, అబ్దుల్లాపూర్మెట్ మండల విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకొని సంబంధిత స్కూల్ అనుమతులను రద్దు చేయాలంటూ బహుజన సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు గ్యార మల్లేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశం,కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ దేవసేన లను కలుసుకొని వినతి పత్రం అందజేశారు. గౌరెల్లి గ్రామ పరిధిలో రివర్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం తమ స్కూల్ బిల్డింగ్ లేకుండానే అక్కడ బిల్డింగ్ ఉన్నట్లుగా అబ్దుల్లాపూర్మెట్ ఎంఈఓ వెంకట్ రెడ్డి పై అధికారులకు తప్పుడు సమాచారం అందించి డిఇఓ సుసింద్రా రావు వద్ద నుండి జనవరి 25న స్కూల్ నడిపేందుకు అనుమతులు ఇప్పిం చారని, రివర్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ బిల్డింగ్ నిర్మించే వ్యవసాయ భూమికి సంబంధించి నాలా ఆర్డర్ ను మండల తాసిల్దార్ ఫిబ్రవరి 9న మంజూరు చేయడం జరిగిందన్నారు. నాలా ఆర్డర్ వచ్చిన తర్వాత స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బిల్డింగ్ నిర్మాణపు అనుమతులు తీసుకొని నిర్మాణాన్ని ప్రారంభించారని కానీ గ్రామపంచాయతీ కార్యదర్శి కేవలం 358 చదరపు గజాల విస్తీర్ణంలోనే నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే అధికారం మాత్రమే ఉండగా స్కూల్ బిల్డింగ్ నిర్మాణానికి 600 చదరపు గజాల స్థలంలో అనుమతులు ఎలా ఇచ్చారని వారు విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఎంఈఓ డిఇఓ స్కూల్ యాజమాన్యంతో కుమ్మక్కై అక్రమ నిర్మాణానికి అన్ని విధాలుగా వారి అండదండలు అందిస్తూ ఎన్నిసార్లు తాము ఫిర్యాదు చేసిన స్పందించలేదని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.బీఎస్పీ నాయకుల ఫిర్యాదుతో గౌరవెల్లి గ్రామంలో అక్రమంగా నిర్మాణం లేకుండానే అనుమతులు తీసుకున్న ప్రాంతాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులు శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా స్కూల్ బిల్డింగ్ నిర్మాణం లేకుండానే అనుమతులు ఇచ్చిన ఎంఈఓ,డీఈవోలపై చర్యలు తీసుకుంటామని తెలిపి స్కూల్ ని సీజ్ చేయడం జరిగిందని బిఎస్పీ నాయకులు గ్యార మల్లేష్ తెలిపారు. కార్యక్రమంలో బిఎస్పి ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కార్యదర్శి ఎంజాల ప్రహ్లాద్, రాంబాబు, బంగారి మైసయ్య, కాంగ్రెస్ నాయకులు చంచల ధనరాజ్, చంచల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

## రుణమాఫీ పై రైతులు హర్షం

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

చిన్న గూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ అధ్యక్షుడి సమక్షంలో పాలాభిషేకం చిన్నగూడూరు మండల కేంద్రంలో డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గౌరవనీయులు శ్రీ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారం ఇచ్చిన హామీ, చెప్పిన మాట ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, అభివృద్ధి ప్రదాత రేవంత్ రెడ్డి కి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి సుధాగాని నాగేష్ , గ్రామ అధ్యక్షులు బత్తేం రమేష్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వడ్లకొండ ఆదాం, మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు జాంగిర్ పాషా, మండల మహిళా నాయకురాలు జంపాల శోభారాణి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది



ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షులు ఉప్పలయ్య, దాసరి శ్రీను, రాములు, మల్లేశం, యాకన్న, నాగన్న, జంపాల శ్రీను, నిరంజన్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (24-06-24)_times of varha main (13-2).qxd 6/24/2024 5:38 AM Page 4





## వితంతువుల పట్ల గౌరవంగా మసలుకోవాలి




టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

స్థానిక చిన్న గూడూరు మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో అంతర్జాతీయ వితంతువుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కో ఆర్డినేటర్ గందసిరి ఉపేంద్ర ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వితంతువుల పట్ల సమాజంలో ఉన్న భావన సరైంది కాదని వారిని శుభకార్యాల్లో తోటి మహిళలతో పాటుగా బొట్టు గాజులు పెట్టి మర్యాదగా మసలుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉదయమా వరలక్ష్మి ఉపేంద్ర గ్రూప్ లీడర్స్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్ ఇన్స్పెక్టర్ పరుశురాంపై బదిలీ వేటు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ఎస్సీ ఎస్టీ కేసు విషయంలో కేసు నమోదు చేయకుండా బాధితులను బెదిరించారనే ఆరోపణలతో నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పరశురాంపై రాచకొండ సిపి బదిలీ వేటు వేసినట్లు సమాచారం. ఈ కేసుతో సంబంధం ఉన్న నాగోల్ పోలీస్ స్టేషన్ ఎస్సై మధు, ఏ ఎస్ ఐ అంజయ్యలపై సస్పెండ్ వేటు పడినట్లు తెలుస్తుంది. కాగా ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న సుధాకర్ ను తదుపరి ఆదేశాలు వచ్చేవరకు నాగోల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించాలని రాచకొండ సిపి ఆదేశాలు జారీ చేశారు.

## డాక్టర్. శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్నూర్



డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆదివారం బిక్కనూర్ మండలంలోని బిజెపి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో బలిదాన్ దివాస్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనచిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పరిరమేష్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు రమేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, చిన్నోళ్ల శంకర్, లింగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్రమాలకు అడ్డాగా మారిన తహసీల్దార్ కార్యాలయం

## డబ్బులు ఇస్తే మిస్సింగ్ పేరుతో భూములు రిజిస్ట్రేషన్

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె






కోదాడ మోతె ఆదివారం మండల తహసీల్దార్ కార్యాలయం అక్రమాల కు అడ్డాగా మారింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ దందా మండలంలోని పలు గ్రామాలకు చెందిన వ్యవసాయ దారులు రైతులు ఏండ్లు గా ప్రభుత్వ భూము లలో కబ్జా లో ఉంటు వారసత్వంగా వచ్చిన భూములు రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పటికీ ఇంకా మిగిలి పోయిన భూములను పట్టాలు కావడం లేదని, ఒక మీ సేవ నిర్వహకుని సహాయంతో మిస్సింగ్‌లో ఉన్నట్లు ధరణిలో లేని ప్రతి భూమిని తన మీ సేవ కేంద్రం ద్వారా అన్ లైన్ లో చేర్చి, ఆ తదుపరి. ఒక ఆర్ఐనీ చెప్పు చేతుల్లో పెట్టుకొని అడిగినంత డబ్బులు అమాయక రైతుల నుంచి వసూలు చేసి, అడ్డ గోలు దందా నడపటంలో సాటి ఎవరు లేరు అన్నట్లు. మండలంలో బహిరంగ రహస్యంగా చెప్పుకుంటున్నారు. గతంలో పని చేసి ప్రస్తుతం ఒక మండలానికి బదిలీ పై వెళ్లిన తహశీల్దార్ కను సైగలతో పాత పాస్ బుక్ లో ఉన్న భూమి, ధరణి లో లేని కారణంతో యస్ఆర్ ఎస్పీ కాలువకు ప్రభుత్వం రైతుల నుంచి భూమి కొనుగోలు చేసిన కాలువ క్రిందపోయిన భూమికి నష్ట పరిహారం తీసుకున్న రైతులు మిగిలిన భూములను మిస్సింగ్‌ల పేరుతో రిజిస్ట్రేషన్ మూడు పట్టాలు ఆరు పహానీల గా లక్షలు దండు కుంటున్నారని రెవిన్యూ అధికారుల తీరుకు ప్రతి రోజు కార్యాలయాలకు వచ్చి పోయే రైతులు చర్చించుకుంటున్నారు. లక్షలు చేతులు మారుతున్నాయని, అదే స్ఫూర్తి నీ నేటికీ కొనసాగిస్తున్నట్లు పలువురు చర్చించు కుంటున్నారు. అవినీతి కి పాల్పడుతున్న ఒక ఉద్యోగి సలహాలు సూచనలతో పాస్ బుక్ లో ఉన్నవి లేనట్లు తప్పు లు సరి చేయడం వంటివి వాటికి ఇబ్బడి ముబ్బడిగా డబ్బులు దండు కుంటున్నరని, పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు మండలంలో బహటంగా ప్రచారం జరుగుతుంది. రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరి మధ్య వర్తులను ఆశ్రయిస్తే ఆ తదుపరి మిగతా తతంగా సదురు అధికారి ఎంత చెబితే అంత కావడంతో కొత్త వారు ఎవరు వెళ్ళి పట్టాలు చేయమని అడిగితే మేము చెపితేనే పనులు అవుతాయని బహిరంగగానే మాట్లాడుతున్నట్లు సమాచారం. మరి కొంత మంది రైతుల భూములు నేటికీ పట్టాలు చేయలేదని రైతులు నిలదీయడంతో చేసేది లేక మండల స్థాయి, ప్రజా ప్రతినిధులను, మధ్యవర్తి వహించిన దళారీలకు నాయకులు సర్ది చెప్పడంతో కథ మళ్ళీ మొదటికి వచ్చింది. ఇదే అదనుగా భావించిన దళారులు రోజు వారీగా తహసీల్దార్ కార్యాలయంలో తమ పనులు చక్క బెడుతున్నారు. అసలైన లబ్ధి దారులకు, ధరణి సేవలు ఉపయోగపడటం లేదని లక్షలు పోగేసుకునే వారి వక్ర మార్గం తో క్షణాలలో పనులు జాప్యం లేకుండా సాగిపోతున్న తీరుతో దర్జాగా దళారుల దందా ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం అవుతుంది. ఈ అక్రమార్కుల చేతుల్లో హస్సేనాబాద్, నామవరం, రాఘవపురం, మామిల్లగూడెం, రావి పహాడ్ కర్కయలగూడెం, అన్నారీ గూడెం, ఉర్లు గొండ, తుమ్మ గూడెం నెరడవాయితో పాటు తండాలు ఆవాస గ్రామాలకు చెందిన బాధిత రైతులు ఉన్నట్లు పలువురు చర్చించు కుంటున్నార . బాధిత రైతులకు న్యాయం ఎలా జరుగుతుందని దళారి వ్యవస్థకు ముగింపు ఎలా ఉంటుందో చూడాలి మరి.

### తహశీల్దర్ సంఘమిత్ర వివరణ



నేను ఎలక్షన్ కోడ్ లో భాగంగా మండలానికి వచ్చాను. అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేయడం లేదు తప్పులు సరి చేసే అధికారం కలెక్టర్‌కి ఆర్‌డిఓలకు ఉన్నది ప్రస్తుతం ఎలాంటి పనులు చేయ లేదు. ఈ అక్రమాల విషయం నాకు తెలియదు అట్లాంటిది ఏమైనా ఉంటే ఉన్నత అధికారుల పరిశీలిస్తారు.

# రైతు సమస్యల సాధనలో ఒక ఆయుధం అవుతా..!

### యువ దళపతి కిసాన్ పరివార్ సంస్థ వ్యవస్థాపకులు నానవత్ భూపాల్ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



రైతుల సమస్యల సాధనలో ఒక ఆయుధం అవుతానని యువ దళపతి కిసాన్ పరివార్ సంస్థ వ్యవస్థాపకులు నానవత్ భూపాల్ నాయక్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కురవి మండలం, కందికొండ గ్రామ పరిధిలో గల కిసాన్ పరివార్ వ్యవసాయ క్షేత్రాన్ని సంస్థ వ్యవస్థాపకులు శ్రీ నానవత్ భూపాల్ నాయక్, ఉత్తరప్రదేశ్ కు చెందిన సనాతన్ ధర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ నారాయణానంద్ గిరి మహారాజ్ స్వామీజీ తో కలిసి వీక్షించినారు. ఈ సందర్భంగా భూపాల్ నాయక్ మాట్లాడుతూ నేను రాజకీయ లాభాలా కోసం ఇక్కడికి రాలేదని మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో గల యువత రైతుల సమస్యల సాధనలో ఒక ఆయుధం అవ్వటానికే ఉన్నానని అన్నారు. ఇక్కడ రైతులకు పండించే పంటకు సరైన గిట్టుబాటు ధర లేక, అన్నంపెట్టే పనిని వదిలేసి పట్టణాలకు వలస బాట పడుతున్నారని అలాంటి రైతు అన్నలకు తమ్ముళ్లకు ఇంకెప్పుడు అలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే ప్రతి పంటకు గిట్టుబాటు ధర అత్యధికంగా ఉండాలని అన్నారు. అందుకే ఇక్కడ దళారీ వ్యవస్థ కాకుండా స్వయంగా రైతులకు లాభం చేకూరి ఎకరానికి రెండు లక్షల రూపాయల లాభసాటి వ్యవసాయం పద్ధతులను వివరించే విధంగా కందికొండ వ్యవసాయ క్షేత్రం ను ఒక ఆదర్శ వ్యవసాయ క్షేత్రం గా తీర్చి దిద్ది, మండలాల వారీగా కొనుగోలు కేంద్రాలను నిర్మించి, గత ఎన్నికల్లో ప్రకటించిన హామీ పత్రం లో పేర్కొన్న విధంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ని నిర్మించి రైతులకు ఉపయోగం తో పాటు యువతకు ఉపాధి అందించే పనిలో సర్వత్రా నిమగ్నమై ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తనకు ఉన్న అనుభవన్నీ వివరించారు, ఈ ప్రాంతానికి ఇంత గొప్ప మనసున్న భూపాల్ నాయక్ వంటి మంచి సేవకుడు దొరకడం ఇక్కడి ప్రజల పూర్వ జన్మ సుకృతం అని తెలిపారు.

# కమలంలో కోల్డ్ వార్!

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవికి కొత్త వ్యక్తిని నియమించే ప్రక్రియలో బిజెపి నేతల రాజకీయం వీధికెక్కుతోంది. పార్టీలో అంతర్గతంగా కోల్డ్ వార్ జరుగుతోంది. ఒకరి ప్రయత్నాలకు ఒకరు గండికొడుతున్నారు. బిజెపి అధ్యక్ష పదవికి పోటీ పడే వారు ఢిల్లీలో ఎవరికి వారు తమ లాబీయింగ్ ముమ్మరం చేస్తున్నారు. ఒకరి కొకరు పోటీపడుతూ ఎదుటి వారి ప్రయత్నాలు దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా పార్లమెంటు సమావేశాల తర్వాతే రాష్ట్ర బిజెపి చీఫ్ పదవికి సరైన అభ్యర్థి ఎంపిక కొలిక్కి వస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్లమెంటు సమావేశాల అనంతరం బిజెపి జాతీయ అధ్యక్షుడిగా కొత్తవారిని నియమించిన తర్వాతే రాష్ట్ర బిజెపి అధ్యక్షుల మార్పు జరుగుతుందని పార్టీ సంకేతాలు పంపుతోంది. అయితే రాష్ట్రంలో ఉన్న బిజెపి పెద్దలను సమన్వయం చేసుకుని ఢిల్లీలో చక్రం తిప్పేందుకు మరికొందరు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పార్టీలో ఉన్న సీనియార్టీ, ఇతర పార్టీల నుంచి వచ్చి ఉంటే ఆ వివరాలు అన్నింటిని బేరీజు వేసుకుని రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవికి ఎంపిక చేయాలనే ప్రతిపాదనలు రాష్ట్ర అధ్యక్ష పదవిని ఆశిస్తున్న వారి నుంచి పార్టీ అగ్రనేతలపై ఒత్తిడి పెరుగుతోంది. కాగా తాజాగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు పార్టీలో దుమారం రేపాయి. ఆయన ఎవరిని ఉద్దేశించి అన్నారో తెలిసినా ఆ వ్యాఖ్యలను ఎవరు సమర్థించలేదు, వ్యతిరేకించలేదు. ఈ నేపథ్యంలో బిజెపిలో నాయకుల మధ్య విబేధాలు బయటపడుతున్నట్టుగా కనిపిస్తోంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి నియామకం కోసం కీలక నేతలు పోటీ పడుతుండగా ఈటల రాజేందర్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. కేంద్రంలో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నరేంద్ర మోడీ తెలంగాణ నుంచి ఇద్దరికి కేంద్ర మంత్రి పదవులు కట్టబెట్టారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డిని బొగ్గు గనుల శాఖ మంత్రిగా నియమించగా, మాజీ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. ఇక రాష్ట్రం నుంచి కీలకమైన రాష్ట్ర అధ్యక్ష పదవికి విపరీతంగా పోటీ పెరిగింది. బిజెపి రాష్ట్ర అధ్యక్ష రేస్‌లో మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ ముందున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈటల ప్రయత్నాలకు కొందరు అడ్డుతగులుతున్నారని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈటల కన్నా ముందు నుంచీ పార్టీలో ఉన్న వారిని కాదని ఈటలకు ఇవ్వడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలకు పరోక్షంగా ఈటల కౌంటర్ ఇవ్వడంతో బిజెపి అంతర్గత వార్ బయటపడింది. "తెలంగాణలో బీజేపీని నడిపించేందుకు నాయకుడు మాత్రమే కాదు, ఫైటర్ కావాలంటూ" రాజాసింగ్ వ్యాఖ్యానించారు. రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై ఈటల రాజేందర్ కూడా అంతే ఘాటుగా స్పందించారు. గల్లీ ఫైటర్ కాదు కుంభస్థలం మీద కొట్టే దమ్మున్నోడు కావాలని అంతే వేగంగా ఈటల సమాధానం చెప్పారు. సందర్భం వస్తే జేజమ్మతో అయినా కొట్లాడేటోల్లమంటూ గట్టిగా కౌంటర్ ఇచ్చారు. ఐదుగురు ముఖ్యమంత్రులతో కొట్లాడానని ఈటల రాజేందర్ తనదైన శైలిలో కీలక వ్యాఖ్యలు చేశారు. దీంతో ఇప్పుడు తెలంగాణ బిజెపి పగ్గాలు ఎవరికి చిక్కుతాయనేది రాజకీయంగా ఆసక్తిని పెంచుతోంది. తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా 8 ఎంపి స్థానాలు బిజెపి గెలుచుకుంది. అంతకుముందు జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కూడా 8 అసెంబ్లీ స్థానాల్లో బిజెపి జెండా ఎగురవేసింది. దీంతో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి గ్రాఫ్ గత ఎన్నికల్లో ఎక్కువగా పెరగడం, ఓటింగ్ శాతం కూడా 36 శాతానికి బిజెపి చేరుకోవడంతో పార్టీ రానున్న ఎన్నికలపై దృష్టిసారించింది. ఇందుకు అనువైన రాష్ట్ర కమల దళపతి కోసం కసరత్తు ముమ్మరం చేసింది. పార్లమెంటు సమావేశాలు ముగిసేలోగా ఒక కొలిక్కి వస్తుందని భావిస్తున్న ఎంపిలంతా ప్రస్తుతం ఢిల్లీకి చేరుకున్నారు. పార్లమెంటులో ఎంపిలుగా ప్రమాణ స్వీకారం చేసేందుకు బయలు దేరి వెళ్లారు. బీజేపీలో నిబంధనల ప్రకారం ఒక నేతకు ఒకటే పదవి సూత్రాన్ని అనుసరించే అవకాశం ఉంది.

## 25న చిన్నగూడూరు మండలస్థాయి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల ఎంపిక

### మండల విధ్యాశాఖాధికారి బి. పూల్ చంద్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ క్రీడాప్రాధికార సంస్థ హైదరబాదు వారి ఆదేశానుసారము 2024-25 కు గాను హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ 4 వ తరగతి ప్రవేశాలకొరకు ఈ నెల 25 న చిన్నగూడూరు మండలస్థాయి క్రిడోత్సవాలను మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు మండల విధ్యాశాఖాధికారి బి. పూల్ చంద్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలస్థాయి క్రిడోత్సవాలను మండల పి.డి లు జక్కినాగేశ్వర్, కందుల సునిత, డి. వనిత లు నిర్వహిస్తారని తెలిపారు. ఈ క్రీడలలో పాల్గొనే బాల బాలికలు 2015-16 ల మధ్య జన్మించి వుండాలని వీరు 3వ తరగతి ప్రొగ్రెస్ రిపోర్టు, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ 5 ఫోటోలు తీసుకొని రావాలని ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 29 న మహబూబాబాద్ లోని ఎన్ టి ఆర్ స్టేడియంలో జిల్లాస్థాయి పోటీలలో మండలం నుండి 20 మంది బాలురు, 20 మంది బాలికలు పాల్గొంటారని ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఓఆర్‌ఆర్‌పై బస్సు బోల్తా.. ఇద్దరి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడడంతో ఇద్దరు మృతి చెందగా, పది మందికిపైగా గాయపడ్డారు. ఈ సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివా రం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మార్నింగ్ స్టార్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు హైదరాబాద్ నుంచి ముంబైకి ప్రయాణికులతో సాయంత్రం బయల్దేరింది. బస్సు నార్సింగి సమీపంలోని ఒ ఆర్‌ఆర్ వద్దకు రాగానే అదుపు తప్పి బోల్తాపడింది. దీంతో బస్సు చక్రా ల కింద పడి ఇద్దరు మృతి మరో పది మంది గాయపడ్డారు. గమనించిన వాహనదారులు వెంటనే గాయపడిన వారిని బయటకు తీసి అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న నా ర్సింగి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో బస్సును పక్కకు తప్పించారు.

## అడవిపంది మాంసం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మధిర రేంజ్ పరిధిలోని బోనకల్ మండలం, చొప్పాకట్లపాలెం గ్రామ శివారులో అడవిపంది మాంసాన్ని విక్రయిస్తున్న ఇద్దరినీ అదుపులో తీసుకొని కేసు నమోదు చేశారు. 1.వెంకన్న, తండ్రి ముత్తయ్య , గ్రామం :నాగుల్వంచ, 2.మొగిలి అద్దయ్య, తండ్రి గోపయ్య, గ్రామం :చిరునోమ ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ వో మధిర విజయం లక్ష్మి, డివైఆర్ఓ వెంకట లక్ష్మి, సూరిబాబు, ఎఫ్‌బిఓ, బోనకల్, విజయ్, సురేష్, రాజేందర్, ఉపేంద్రయ్య బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
24-06-2023



# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)..

గడువు ముగుస్తున్నప్పటికీ, స్థానిక సంస్థల ఎన్నికల వరకు ఆయననే అధ్యక్షునిగా కొనసాగించే అవకాశమున్నట్టు సమాచారం.

## నామినేట్ పదవుల భర్తీపై సమాలోచనలు

పార్లమెంట్ ఎన్నికల ముందు నామినేట్ పదవుల భర్తీకి సంబంధించి 37 కార్పొరేషన్లకు చైర్మెన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో అధికారికంగా ఉత్తర్వులు వెలువడలేదు. ఎన్నికల ఫలితాలు, తదనంతర పరిణామాల నేపథ్యంలో గతంలో వెలువడిన నామినెట్ పదవుల భర్తీని యథావిధిగా కొనసాగిస్తారా? మారుస్తారా? అనే అంశంపై క్లారిటీ రావాల్సి ఉంది. నామినేటెడ్ పోస్టుల భర్తీని పున:సమీక్షించాలని కొంతమంది నాయకులు అధిష్టానానికి విన్నవించినట్టు సమాచారం. సీనియార్టీ ప్రాతిపదికన కాకుండా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పనితీరు ఆధారంగా పోస్టులను భర్తీ చేయాలని పార్టీ పెద్దలు యోచిస్తున్నట్టు తెలిసింది. బీఆర్ఎస్, ఇతర పార్టీల నుంచి పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరిన నేపథ్యంలో నామినెట్ పదవుల్లో పలు మార్పులు చోటు చేసుకునే అవకాశముందని భావిస్తున్నారు.

# మత్స్యకారుల జీవన చిత్రం

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

మత్స్యకారుల జీవన చిత్రంవంశీ రామ్ పెండ్యాల, అజరు, స్వాతి భీమిరెడ్డి, ఏపూరి హరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'రేవు'. ఈ చిత్రంలో గురు తేజ్, సుమేష్ మాధవన్, హేమంత్ ఉ ధ్ధ్వవ్, లీలా వెంకటేష్ కొమ్మూరి ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని సంహిత్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై నిర్మాత డా. మురళీ గింజుపల్లి నిర్మిస్తున్నారు. నవీన్ పారుపల్లి సమర్పకులుగా ఉన్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు, సినిమా ప్రొడక్షన్ పర్యవేక్షకులుగా ఫిలిం జర్నలిస్ట్ ప్రభు వ్యవహరిస్తున్నారు. హరినాథ్ పులి దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ మూవీ టీమ్ ఫ్యాషన్ షో, స్పెషల్ పార్టీ నిర్వహించారు. ఈ షోలో చిత్ర బృందంతో పాటు మురళీ మోహన్, ఆర్జీవీ, అనన్య నాగళ్ల, సంపత్ నంది, ఉత్తేజ్ అతిథులుగా పాల్గొని సందడి చేశారు. నిర్మాత డాక్టర్ మురళి గింజుపల్లి మాట్లాడుతూ,'మత్స్యకారుల జీవన చిత్రానికి ఇదొక ప్రతిబింబం. ఒక మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం' అని తెలిపారు. 'యూఎస్ నుంచి వచ్చిన తర్వాత మురళికి ఈ సినిమా ఫస్ట్ కాపీ చూపించాం. ఆయన చాలా హ్యాపీగా ఫీలయ్యారు. చాలా సహజంగా ఈ సినిమా సాగుతుంది. ఇందులోని ఎమోషన్ ఆకట్టుకుంటుంది. ఆర్టిస్టులు నేచురల్ పర్ఫార్మెన్స్ చేశారు' అని నిర్మాణ సూపర్ విజన్ జర్నలిస్ట్ ప్రభు అన్నారు.

# మూడు భిన్న ప్రపంచాలతో కల్కి



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

మూడు భిన్న ప్రపంచాలతో కల్కిప్రభాస్ నటిస్తున్న సైన్స్ ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898 ఎడి'. ఈ చిత్ర ఫస్ట్ గ్లింప్స్ భారతీయ పురాణాలలో రూట్ అయిన 'కల్కి 2898 ఎడి' సినిమాటిక్ యూనివర్స్‌ని ప్రేక్షకులకు పరిచయం చేస్తే, తాజాగా రిలీజ్ చేసిన ట్రైలర్ ఇంకా డీప్‌గా ఎపిక్ నెరేటివ్‌ని మహా అద్భుతంగా చూపింది. అమితాబ్ బచ్చన్ 'అశ్వత్థామ'గా డేరింగ్ స్టంట్స్ చేస్తే, కమల్ హాసన్ 'యాస్కిన్'గా గుర్తించలేని డెడ్లీ అవతార్‌లో కనిపించారు. 'బుజ్జి'తో కలిసి ప్రభాస్ 'భైరవ'గా బౌంటీ హంట్‌లో అదరగొట్టారు. దీపికా పదుకొనె 'సుమతి' పాత్రను పోషించింది. దిశా పటానీ 'రాక్సీ'గా పవర్ ఫుల్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకుంది. ఈ ట్రైలర్ ఈ సినిమాలోని మూడు డిఫరెంట్ వరల్డ్స్‌ని పరిచయం చేసింది. దర్శకుడు నాగ్ అశ్విన్ విజనరీ అప్రోచ్, అద్భుతమైన విజువల్స్, స్టోరీ టెల్లింగ్‌తో భారతీయ సినిమాని రిడిఫైన్ చేయగలదని, అది ఈనెల 27న నిరూపించగలదనే నమ్మకం ఉంది అని చిత్ర యూనిట్ తెలిపింది.

# కాశ్మీర్ వ్యాలీలో మిస్టర్ బచ్చన్



కాశ్మీర్ వ్యాలీలో మిస్టర్ బచ్చన్రవితేజ, డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'మిస్టర్ బచ్చన్'. ప్రస్తుతం కాశ్మీర్ వ్యాలీలో ఓ పాటను చిత్రీకరిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే 90% షూటింగ్ పూర్తి చేసుకుని, ముగింపు దశకు చేరుకుంది. తాజా షెడ్యూల్‌లో రవితేజ, భాగ్యశ్రీ బోర్స్ పై బ్యూటీఫుల్ మెలోడీ డ్యూయెట్‌ని షూట్ చేస్తున్నారు. ఈ పాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. కాశ్మీర్‌లోని అద్భుతమైన లొకేషన్లలో ఈ పాట చిత్రీకరణ గత నాలుగు రోజులుగా కొనసాగుతోంది. లొకేషన్ సెలెక్షన్, సాంగ్ జోనర్ సినిమాలో విజువల్ ఫీస్ట్, ఎమోషనల్ ఎలిమెంట్‌ని యాడ్ చేస్తోంది. 90% చిత్రీకరణ పూర్తి కావడంతో, మిగిలిన పార్ట్స్‌ని చిత్రీకరించే దిశగా టీమ్ శరవేగంగా పని చేస్తోంది. రవితేజ, హరీష్ శంకర్, అద్భుతమైన ప్రొడక్షన్ టీమ్ సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా తప్పకుండా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకాన్ని మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు అని చిత్ర యూనిట్ తెలిపింది. జగపతి బాబు, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈచిత్రానికి సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, సమర్పణ: పనోరమా స్టూడియోస్, టీ-సిరీస్, సంగీతం: మిక్కీ జె మేయర్, డీవోపీ: అయనంక బోస్, ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి, ఎడిటింగ్: ఉజ్వల్ కులకర్ణి.

# నేడు కొలువుదీరనున్న లోక్‌సభ



**న్యూఢిల్లీ :** కొత్తగా ఎన్నికైన సభ్యులతో లోక్‌సభ కొలువుదీరనుంది. సోమవారం మొదలు కాను న్న తొలి సెషన్‌లో కొత్తగా ఎన్నికైన సభ్యులు ప్ర మాణ స్వీకారం చేయనున్నారు. బుధవారం లోక్‌సభ స్పీకర్ ఎన్నిక జరుగుతుంది. గురువారం పా ర్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించనున్నారు, భారతీయ జనతా పార్టీ (బిజెపి) నేత, ఏడు సార్లు ఎంపి భర్తృహరి మహతాబ్‌ను ప్రొటెమ్ స్పీకర్‌గా నియమించడంపై వివాదం ఈ సెషన్‌ను ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఆయన నియామకా న్ని ప్రతిపక్షాలు విమర్శించాయి. ప్రొటెమ్ స్పీ కర్ పదవికి కాంగ్రెస్ సభ్యుడు కె సురేష్‌ను ప్ర భుత్వం అలక్ష్యం చేసిందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. లోక్‌సభ సభ్యుడుగా అంతరాయం లే కుండా ఏడు సార్లు ఉన్న మహతాబ్ ప్రొటెమ్ స్పీ కర్ పదవికి అర్హుడని, సురేష్ 1998, 2004 ఎ న్నికల్లో ఓడిపోయారని, దానితో ఆయన దిగువ సభలో వరుసగా నాలుగవ తడవ సభ్యుడుగా ఉ న్నారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. సురేష్అంతకుముందు 1989, 1991, 1996, 1999 ఎన్నికల్లో లోక్‌సభకు ఎన్నికయ్యారు, సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లో మహతాబ్‌తో లోక్‌సభ ప్రొటెమ్ స్పీకర్‌గా ప్రమాణ స్వీకారం చేయిస్తారు, ఆ తరువాత మహతాబ్ పార్లమెంట్ భవనానికి చేరుకుని ఉదయం 11 గంటలకు లోక్‌సభ సమావేశా న్ని ఏర్పాటు చేస్తారు, 18వ లోక్‌సభ తొలి సెషన్ సందర్భంగా సభ్యులు ఒక నిమిషం మౌనం పాటించడంతో కార్యకలాపాలు మొదలవుతాయి. అనంతరం లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ దిగువ సభకు ఎన్నికైన సభ్యుల జాబితాను సభకు సమర్పిస్తారు, అటుపిమ్మట లోక్‌సభ నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీని సభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేయవలసిందని మహతాబ్ కోరతారు, 26న స్పీకర్ ఎన్నిక వరకు సభా కార్యకలాపాల్లో తనకు సాయం నిమిత్తం రాష్ట్రపతి నియమించిన చైర్‌పర్సన్ల బృందంతో ప్రొటెమ్ స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు, లోక్‌సభకు కొత్తగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించడంలో మహతాబ్‌కు తోడ్పడేందుకు కొడికున్నిల్ సురేష్ (కాంగ్రెస్), టిఆర్ బాలు (డిఎంకె), రాధా మోహన్ సింగ్, ఫగ్గన్ సింగ్ కులస్తే (ఇద్దరూ బిజెపి), సుదీప్ బందోపాధ్యాయ (టిఎంసి)లనురాష్ట్రపతి నియమించారు. చైర్‌పర్సన్ల బృందం తరువాత ప్రొటెమ్ స్పీకర్ మంత్రి మం డలి సభ్యులతో లోక్‌సభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అక్షర క్రమంలో రాష్ట్రాలకు చెందిన స భ్యులు తదుపరి రెండు రోజుల్లో ప్రమాణ స్వీకారం చే స్తారు. లోక్‌సభ స్పీకర్ పదవికి బుధవారం ఎన్నిక జరుగుతుంది. ఆ వెంటనే ప్రధాని తన మంత్రి మండలిని సభకు పరిచయం చేస్తారు. రాష్ట్రపతి 27న పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించవలసి ఉంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై చర్చ 28న మొదలవుతుంది. ఆ చర్చకు ప్రధాని జూలై 2న లేదా 3న సమాధానం ఇవ్వవచ్చు. ఉభయ సభలు ఆ తరువాత కొద్ది కాలం విరామం తీసుకుంటాయి. కేంద్ర బడ్జెట్ ప్రతిపాదన నిమిత్తం ఉభయ సభలు తిరిగి జూలై 22న సమావేశం అవుతాయి.

# అఫ్ఘాన్ సంచలనం



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

టి20 ప్రపంచకప్‌లో ఆదివారం పెను సంచలనం నమోదైంది. ప్రపంచకప్ సూపర్8లో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన గ్రూప్1 మ్యాచ్‌లో అఫ్గానిస్థాన్ 21 పరుగుల తేడాతో చారిత్రక విజయాన్ని అందుకుంది. పటిష్టమైన ఆస్ట్రేలియాను ఓడించి అఫ్గాన్ సెమీ ఫైనల్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గాన్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 148 పరుగులు చేసింది. తర్వాత లక్షఛేదనకు దిగిన ఆస్ట్రేలియా 19.2 ఓవర్లలో కేవలం 127 పరుగులకే కుప్పకూలింది. స్వల్ప లక్షంతో బ్యాటింగ్ చేపట్టిన కంగారూలకు ఆరంభంలోనే కష్టాలు మొదలయ్యాయి. ఓపెనర్లు ట్రావిస్ హెడ్, వార్నర్‌లు విఫలమయ్యారు. హెడ్ ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. నవీనుల్ హక్ అద్భుత బంతితో అతన్ని క్లీన్‌బౌల్డ్ చేశాడు. మరోవైపు వార్నర్ కూడా 3 పరుగులు మాత్రమే చేసి నబి బౌలింగ్‌లో ఔటయ్యాడు. జట్టును ఆదుకుంటాడని భావించిన కెప్టెన్ మిచెల్ మార్ష్ కూడా నిరాశ పరిచాడు. మార్ష్ తన పేలవమైన బ్యాటింగ్‌ను ఈ మ్యాచ్‌లోనూ కొనసాగించాడు. కేవలం 9 పరుగులు మాత్రమే చేసి వెనుదిరిగాడు. దీంతో ఆస్ట్రేలియా 32 పరుగులకే మూడు వికెట్లను కోల్పోయింది. ఈ దశలో మాక్స్‌వెల్ ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. అతనికి స్టోయినిస్ (11) కాస్త అండగా నిలిచాడు. మరోవైపు అఫ్గాన్ బౌలర్లు వరుస క్రమంలో వికెట్లను తీస్తూ ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు. గ్లెన్ మాక్స్‌వెల్ 41 బంతుల్లో ఆరు ఫోర్లు, 3 సిక్సర్లతో 59 పరుగులు చేశాడు. మిగతా వారు విఫలం కావడంతో ఆస్ట్రేలియాకు ఓటమి తప్పలేదు. ప్రత్యర్థి జట్టు బౌలర్లలో నవీనుల్ హక్ మూడు, గుల్బదిన్ నైబ్ నాలుగు వికెట్లను పడగొట్టారు.

## శుభారంభం..

అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్థాన్‌కు ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్‌లు శుభారంభం అందించారు. ఇద్దరు ఆస్ట్రేలియా బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ స్కోరును ముందుకు నడిపించారు. ఈ జోడీని విడగొట్టేందుకు ప్రత్యర్థి జట్టు బౌలర్లు చేసిన ప్రయత్నాలు చాలా సేపటి వరకు ఫలించలేదు. కీలక ఇన్నింగ్స్ ఆడిన గుర్బాజ్ 49 బంతుల్లో 4 ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 60 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ 6 ఫోర్లతో 51 పరుగులు సాధించాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 118 పరుగులు జోడించారు. అయితే తర్వాత వచ్చిన బ్యాటర్లు విఫలం కావడంతో అఫ్గాన్ స్కోరు 148 పరుగులకే పరిమితమైంది.

# డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు

డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు యువకులను రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎల్‌బి నగర్ ఎస్ఓటి, చైతన్యపురి, వనస్థలిపురం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 30 గ్రాములు హెరాయిన్, 2గ్రాములు ఎండిఎంఏ, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం%ొ%రాజస్థాన్ రాష్ట్రం, గుడమలాని, బార్మర్‌కు చెందిన విర్మా రామ్ డ్రైవర్‌గా పనిచేస్తూ హైదరాబాద్‌లోని అఫ్జల్‌గంజ్‌లో ఉంటున్నాడు. ఇతడికి రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన దినేష్ కళ్యాణ్ అలియాస్ దినేష్‌కుమార్ అలియాస్ రాహుల్ బాయ్ అలియాస్ దినేష్ బిష్ణోయ్, హీరా రామ్ డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. డ్రగ్స్‌కు బానిసగా మారిని రామ్ వీరి వద్ద కొనుగోలు చేసి తీసుకునేవాడు. తర్వాత వారి వద్ద తక్కువ ధరకు డ్రగ్స్ కొనుగోలు చేసి నగరానికి తీసుకుని వచ్చి అవసరం ఉన్న వారికి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు. ఈ విషయం తెలియడంతో నిఘా పెట్టిన ఎల్‌బి నగర్ ఎస్ఓటి, చైతన్యపురి పోలీసులు మెట్రో స్టేషన్ వద్ద నిందితుడిని పట్టుకున్నారు.

వనస్థలిపురంలో.. ఎండిఎంఏ డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను ఎల్‌బి నగర్ ఎస్ఓటి, వనస్థలిపురం పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 2గ్రాములు ఎండిఎంఏ, రెండు మొబైల్ ఫోన్లు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం సిద్దిపేట జిల్లా, జగదేవ్‌పూర్, ధర్మారానికి చెందిన జెర్రు ఆకాష్, మోగిలి వెంకటేష్ ఇద్దరు ప్రైవేట్ ఉద్యోగులు, నగరంలోని నేరెడ్‌మెట్‌కు చెందిన శ్రీకాంత్ వీరికి డ్రగ్స్ విక్రయిస్తున్నాడు, పరారీలో ఉన్నాడు. ఆకాష్, మోగిలి వెంకటేష్ ఇద్దరు స్నేహితులు కర్మపట్లలోని ఫార్మసీ కంపెనీలో పనిచేస్తున్నారు.

# ఆ ఇద్దరు మెరిసేనా?

## నేడు ఆసీస్‌తో భారత్ పోరు

## కఠిన సవాల్‌కు సిద్ధమైన రోహిత్‌సేన

## కంగారూలకు ఇక చావోరేవో

## రాత్రి 8 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..





గ్రాస్‌ఐలెట్ : కోహ్లి, రోహిత్ రాణించేనా? వరుస విజయాల ఊపుమీదున్న భారత్‌కు కీలక ఆటగాళ్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఫామ్ ఆందోళనగా మారింది. గ్రూప్ దశలో కోహ్లి పూర్తిగా నిరాశపరిచినా.. రోహిత్ ఓ అర్ధ సెంచరీతో మెరిశాడు. సూపర్8లో దంచికొడ్తారని అనుకుంటే ఇక్కడ ఇద్దరూ విఫలమవుతున్నారు. భారత్ ధనాధన్ వ్యూహంతో ఆడుతోంది. దీంతో ఓవర్లో తొలి నాలుగు బంతులు బౌండరీ దాటినా.. చివరి రెండు బంతులను సైతం భారీ షాట్లు ఆడేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే రోహిత్, కోహ్లి వికెట్ పారేసుకుంటున్నారు. సహజశైలిలో ఆడుతూనే దండిగా పరుగులు రాబట్టే ప్రణాళిక ఈ ఇద్దరు తక్షణమే ఆలోచన చేయాలి. లేదంటే, కీలక సెమీఫైనల్ ముంగిట కోహ్లి, రోహిత్ భారత్‌కు బలహీనతగా మారే ప్రమాదం లేకపోలేదు. ఇక మిడిల్ ఆర్డర్ గొప్పగా కనిపిస్తోంది. రిషబ్ పంత్, సూర్యకుమార్ యాదవ్, శివం దూబె, హార్దిక్ పాండ్య ఫామ్‌లో ఉన్నారు. రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్‌లు బ్యాట్‌తో సత్తా చాటేందుకు ఎదురుచూస్తున్నారు. బౌలింగ్ విభాగంలో కుల్దీప్ యాదవ్ చేరిక వైవిధ్యత తీసుకొచ్చింది. కుల్దీప్ మాయ, బుమ్రా పేస్ ప్రత్యర్థులను హడలెత్తిస్తోంది. నేడు ఆసీస్‌పై అర్షదీప్, కుల్దీప్, బుమ్రా ఏం చేస్తారో చూడాలి.

## కంగారూలకు చావోరేవో

అఫ్గాన్ చేతిలో ఓటమి ఆసీస్‌ను ఇరకాటంలో పడేసింది. నేడు భారత్ చేతిలో ఆసీస్ ఓడి.. తర్వాతి మ్యాచ్‌లో బంగ్లాపై అఫ్గాన్ నెగ్గితే ఎటువంటి సమీకరణాలతో పని లేకుండా నేరుగా అఫ్గనిస్థాన్ సెమీఫైనల్‌కు చేరుకోనుంది. భారత్‌పై గెలుపొందినా.. బంగ్లాపై అఫ్గాన్ విజయం సాధిస్తే నెట్ రన్‌రేట్ తెరపైకి రానుంది. దీంతో ఎటు చూసినా ఆస్ట్రేలియాకు నేడు సూపర్8 పోరు అత్యంత కీలకం. ఓటమి నైరాశ్యంలో ఉన్నప్పటికీ ఆస్ట్రేలియాను తక్కువ అంచనా వేయలేం. డెవిడ్ వార్నర్, ట్రావిశ్ హెడ్, మిచెల్ మార్ష్, గ్లెన్ మాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్, టిమ్ డెవిడ్‌లు ఆసీస్‌కు కీలకం కానున్నారు. స్పిన్నర్లు జంపా, ఆగర్ భారత బ్యాటర్లకు సవాల్ విసిరేందుకు ఎదురు చూస్తున్నారు.

## పిచ్, వాతావరణం

టీ20 వరల్డ్‌కప్‌లో అత్యధిక స్కోర్లు నమోదైన వేదిక గ్రాస్ ఐలెట్‌లోని డారెన్ సామీ క్రికెట్ స్టేడియం. భారత్, ఆసీస్ మ్యాచ్‌కు సైతం పరుగుల పిచ్‌ను సిద్ధం చేసే అవకాశం ఉంది. ఇక్కడ నమోదైన అత్యధిక స్కోరు 218 పరుగులు. ప్రపంచకప్‌లో ఇక్కడ ఐదు మ్యాచులు జరుగగా మూడు మ్యాచుల్లో తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు, రెండింట తొలుత బౌలింగ్ చేసిన జట్టు గెలుపొందింది. నేడు మ్యాచ్ ముంగిట భారీ వర్షం సూచనలు ఉన్నాయి. అర్థరాత్రి నుంచి ఉదయం 9 గంటల వరకు వర్షం కురువనుంది. కానీ మ్యాచ్ సమయంలో ఎటువంటి వర్షం సూచనలు లేవు. అవుట్‌ఫీల్డ్‌ను కవర్లతో కప్పి ఉంచితే మ్యాచ్‌కు పెద్దగా ఆటంకం కలిగే అవకాశం ఉండదు. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంది.

## తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), విరాట్ కోహ్లి, రిషబ్ పంత్, సూర్యకుమార్ యాదవ్, శివం దూబె, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, జశ్‌ప్రీత్ బుమ్రా.

ఆస్ట్రేలియా : ట్రావిశ్ హెడ్, డెవిడ్ వార్నర్, మిచెల్ మార్ష్ (కెప్టెన్), గ్లెన్ మాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్, టిమ్ డెవిడ్, మాథ్యూ వేడ్, పాట్ కమిన్స్, ఆష్టన్ ఆగర్, ఆడం జంపా, జోశ్ హాజిల్‌వుడ్.